# మీ ఆడబిడ్డను మరోసారి ఆశీర్వదించండి

● సైదాపురంలో ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

యాదగిరిగుట్ట, అక్టోబర్ 27 : 'ప్రతి ఎన్నికల్లో సైదాపురం నుంచి ప్రచారం ప్రారంభిస్తా... సైదాపురం కలిసివచ్చే గ్రామం.. మీ బిడ్డగా భావించి మరోసారి ఆశీర్వదించండి' అంటూ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి వైకుంఠ ద్వారం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మండలంలోని సైదాపురంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను గెలిపించే బాధ్యత సైదాపురం ప్రజలదేనన్నారు. సీఎం కేసీఆర్ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. గతంతో పోలిస్తే 2 లక్షల ఎకరాలకు పంటసాగు విస్తరించిందన్నారు. విదేశీ చదువుల కోసం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కింద కేసీఆర్ రూ.20లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. రూ. 400 కే వంట గ్యాస్, ఇంటి నిర్మాణం కోసం రూ. 3లక్షల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. 29న ఆలేరులో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



యాదగిరిగుట్ట : సైదాపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

## కాంగ్రెస్‌కు ఓటేస్తే మురుగు కాల్వలో వేసినట్టే..

● డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

సైదాపురం ఎన్నికల ప్రచారంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఓటేస్తే మురికికాలువతో వేసినట్టేనన్నారు. కాంగ్రెస్ నాయకులవి జూటా మాటలని, 60 ఎండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఒక్క ఛాన్స్ అంటూ ముందుకొస్తుందని విమర్శించారు. అప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తారో చెప్పాలన్నారు. సైదాపురంలో గ్రామ పంచాయతీ భవనంతోపాటు అన్ని కుల సంఘాల భవనాలను బీఆర్ఎస్ పాలనలో కట్టించినట్లు తెలిపారు. కులాల పేరుతో కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని, కేసీఆర్ పాలనలోనే అన్ని కులాలకు గౌరవం దక్కిందన్నారు. ఎంపీగా గెలిచిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఒక్క రూపాయైన ఇచ్చిండా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మురుగు కాల్వలో వేసినట్లేనని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతను 40 వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ ప్రజలకు ఏం చేసిందో చెప్పాలి

- సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నాడు ఎందుకు ఇవ్వలేదు
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదు
- రైతుల మోటర్లకు మీటర్లు పెట్టాలని బీజేపీ ప్రయత్నం
- గుండాల మండలంలో ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

గుండాల : వేలాది మంది తెలంగాణ బిడ్డలను బలితీసుకన్న పార్టీ కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బండకొత్తపల్లి, వస్తాకొండూర్, పెద్దపడిశాల, తుర్కలశాపూరం, వంగాల, అంబాల, పాచిల్ల, గుండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ నాడు పోరాటం చేసి తెలంగాణ సాధించాడని గుర్తు చేశారు. నేడు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నాడు పాలించిన ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇటువంటి పథకాలు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. మరో వైపు బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి మహిళలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. రైతులకు వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. ముచ్చటగా మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు రూ.400 గ్యాస్ అందిస్తామని అన్నారు. గుండాల మండలానికి కాళేశ్వరం సాగుజలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎండీ.ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతీశోభన్ బాబు, జడ్పీటీసీ కోలుకొండ లక్ష్మీరాములు, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ పాండరి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, సర్పంచులు గోపాల్‌ల్దాస్ భిక్షమమ్మ, పిట్టల హేమలత, జక్కుల భిక్షమయ్య, పాల అబ్బులు, బాషిరెడ్డి, పందుల రేఖ, ఎంపీటీసీలు కుంచాల సుశీల, పొన్నగాని మహేశ్, బొంగు శ్రీశైలం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మి, మాజీ ఎంపీపీ వేణుగోపాల్, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేసి కష్టాలు కొని తెచ్చుకోవద్దు

● గంధమల్లలో ఎన్నికల ప్రచారంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

తుర్కపల్లి, అక్టోబర్ 27 : కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రాష్ట్రం అంధకారమవుతుందని, ప్రజలు కష్టాలు కొని తెచ్చుకోవద్దని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని గంధమల్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏండ్ల సీమాంధ్రపాలకుల హయాంలో జరగని అభివృద్ధి 10ఏండ్ల కాలంలో బీఆర్ఎస్ పాలనలో చేసి చూపించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, సంక్షేమం ఆగదన్నారు. ఎమ్మెల్యే గొంగిడి సునీతను ఆశీర్వదించి మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈనెల 29న ఆలేరులో నిర్వహించనున్న సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన హమాలీ సంఘం నాయకులు నాగాయపల్లి చంద్రం శ్యాగర్ల భిక్షపతి, యూత్ నాయకులు శ్రీకాంత్, దినేశ్‌లతో పాటు 50మంది ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ బీకు నాయక్, ఎంపీపీ బూక్యా సుశీలారవీందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీనిఖిల్ , పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, పార్టీ సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, మండల ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి సురేందర్, కోఆప్షన్ సభ్యుడు రహమత్‌షరీఫ్, సర్పంచ్ శ్యాగర్ల వాణి, ఎంపీటీసీ బొల్ల శ్రీలతానర్సింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మోతీరాం, వెంకటేశ్ పాల్గొన్నారు.

# కులం పేరుతో ప్రచారం చేస్తున్న నాయకులను నమ్మొద్దు

● మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

ఆలేరు, అక్టోబర్ 27 : ఆలేరు నియోజకవర్గంలో కులం పేరు చెప్పుకుంటూ ప్రచారం చేస్తున్న నాయకులను ప్రజలు నమ్మి మోసపోవద్దని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. శుక్రవారం ఆలేరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డిని మూడోసారి గెలిపించుకోవాలన్నారు. ఈనెల 29న ఆలేరు పట్టణంలో జరిగే సీఎం ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్, కౌన్సిలర్ రాయపురం నరసింహులు, కందుల శ్రీకాంత్, బేతి రాములు, పత్తి వెంకటేశ్, చింతకింది మురళి, జల్లి నరసింహులు, సంపత్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రచార జోరు

మోటకొండూర్, అక్టోబర్ 27 : బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలిపించాలని మండలంలోని నాంచారిపేటలో శుక్రవారం ఎంపీపీ పైళ్ల ఇందిరాసత్యనారాయణరెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పైళ్ల వినోదాసుధాకర్‌రెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కందాడి వెంకటరామిరెడ్డి, నాయకుడు పుల్లారెడ్డి, వార్డు సభ్యులు ఉన్నారు.

ఆలేరు రూరల్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలిపించాలని శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు మండలంలోని కొలనుపాకలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జంగ స్వామి, మామిడాల భానుచందర్, మిట్టపల్లి వీరస్వామి, పాపకారి లక్ష్మీకాంత్‌రెడ్డి, మడిపల్లి సురేశ్, జంగ కమల పాల్గొన్నారు.

రాజాపేట : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలిపించాలని మండలంలోని పారుపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాపోలు తిరుపతిరెడ్డి, దామోదర్‌రెడ్డి, ఎడ్ల రాంచంద్రారెడ్డి, మోత్కుపల్లి నవీన్, ఎండీ అజ్గర్, రాసమల్ల మహేందర్, చీరె మహిపాల్, జూకంటి జానకిరాములు, కందుకూరు నరేశ్, పవన్‌కుమార్‌రెడ్డి, శరత్‌కుమార్‌రెడ్డి, వంశీ పాల్గొన్నారు.



మోటకొండూర్ : నాంచారిపేటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ పైళ్ల ఇందిరాసత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కొరె వెంకన్న, ఇన్‌చార్జిలు గజ్జెంకి భిక్షం, పుట్ట నర్సిరెడ్డి, గడ్డం దశరథగౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, బీసు ధనలక్ష్మి, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు సోలిపురం అరుణ, ప్రభాకర్, కనకయ్య, రాంబాబు పాల్గొన్నారు.



ఆలేరు రూరల్ : కొలనుపాకలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూరు(ఎం)లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
MARKETING EXCUTIVE IN REPUTED BOOK PUBLISHING COMPANY PLACE OLD NALGONDA DIST CELL: 8142444973.
NLG-

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

KIDNY STONES
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

PLOT FOR SALE
★ Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626
నల్లగొండ : 9182777635
దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059